RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 276 గురువారం జూలై 31 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH




# హాస్టల్ విద్యార్థులకు దారేది...?

- ప్రారంభమై రెండేళ్ళైన కానరానిఎంజెపి హాస్టల్ దారి..
- గతేడాదే కంప్లైంట్ చేసిన రోడ్డు వేయని కాంట్రాకర్..
- కలెక్టర్ వచ్చి చూసి చెప్పిన వినని వైనం..!
- సిబ్బందికీ విద్యార్థుల పేరెంట్స్‌కి తప్పని నిత్య కష్టం..!
- విద్యార్థులను బెంబేలెత్తిస్తున్న హాస్టల్ రోడ్డు పరిస్థితి..
- ప్రహరి గోడ నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రుల ఆవేదన
- కుక్కలు స్వైర విహారం చేస్తూ విద్యార్థులు భయభ్రాంతులకు గురి





మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరువగా ఉండే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామం చింతమడకలో రెండేళ్ళ క్రితం నూతనంగా నిర్మించి ప్రారంభించిన మహాత్మా జ్యోతీభా పూలే చింతమడక గురుకుల పాఠశాలకు వెళ్ళే దారి సరిగా లేక ప్రతీరోజు విధులకు హాజరయ్యే సిబ్బందితో పాటు తమ పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులకు కూడ ఇబ్బందిగా ఉందని ఇక్కడి సిబ్బంది ఇంకా విజిటింగ్‌కి వచ్చే పీరెంట్స్ వాపోతున్నారు. ఇదే విషయాన్ని పేరెంట్స్ అందరూ కలిసి సరిగ్గా నేటికీ ఏడాది క్రితం పిల్లల్ని కలుద్దామని వస్తే అసలు దారి బండరాళ్ళతోనూ అద్దె దారి బురద గుంటలతో కష్టంగా ఉందని అలాగే కంపౌడ్‌వాల్ లేక కుక్కలు స్వైర విహారం చేస్తూ పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తూన్నాయని, డార్మేటరితో పాటు విజిటర్స్ షెడ్డు నిర్మించాలని గత జూలై 29 న కంప్లైంట్ చేస్తే ఆగస్టు 15 శుక్రవారం రోజున అప్పటి జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పాఠశాలను సందర్శించి పలు సమస్యల పై స్పందించి ఆయా సమస్యల పరిష్కారం చేయాలని ఆదేశాలను జారిచేసారుఅయిన పలు సమస్యలు అలాగే ఉన్నాయని ముఖ్యంగా మొదటి సమస్య ఎంజెపి కి వెళ్ళే దారి అని అలాగే డార్మిటరి, విజిటర్స్ షెడ్డు నిర్మించలేదని ప్రహారిని సగంలోనే ఆపేశారని విద్యార్థినిల తల్లిదండ్రులు కోపానికి వస్తున్నారు ఇప్పటికైనా కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి,ఎంజెపి చింతమడక గురుకుల పాఠశాలను సందర్శించి ప్రభుత్వం తరపున యుద్ధ ప్రాతిపదికన ఆయ సమస్యల పరిష్కారంకై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అట్లనే హాస్టల్లో ఉండేది ఆడపిల్లలని వచ్చేది చలి కాలం కాబట్టి,పియం సూర్య యోజన పథకంలో గాని వేరే ఇతర పథకాల వల్లైన సౌర విద్యుత్ హీటర్లని బిగించి అమ్మాయిల స్నానాలకు వేడి నీటిని అందించేల చొరవ చూపాలని కోరారు..